నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 14, మార్చి 2026 పేజీలు:4



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

• వేసవిలో తాగునీటికి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి • ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి • సోలిపూర్ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్

వివరాలు 3లో..

# ఆర్‌సీసీ ఇళ్లలో అద్దెకు ఉంటున్నారా?

## అయితే మీకు ఇందిరమ్మ ఇల్లు లేనట్లే?

• రాయపర్తిలో ఇందిరమ్మ ఇళ్లకు బ్రేక్ • పీడీ ఆఫీసులో నిలిచిన బిల్లులు.. • అద్దె ఇంట్లో ఉంటే అపరాధమా? • పక్కా ఇళ్ల సాకుతో పేదలకు మొండిచేయి చూపుతున్న అధికారులు! • నిబంధనల ఉచ్చులో ఇందిరమ్మ ఇల్లు • రేకుల షెడ్డు ఉంటేనే బిల్లులా? • రాయపర్తిలో లబ్ధిదారుల గళం

2





# ముగిసిన ఇంటర్ పరీక్షలు

## ఆనందంతో విద్యార్థుల కేరింతలు

కల్వకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్)-మార్చి 13:

కల్వకుర్తి పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాలలో ఇంటర్ రెండవ సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 7 సెంటర్లలో 1448 మంది విద్యార్థులకు గాను 1408 విద్యార్థులు హాజరు కాగా 40 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎగ్జామ్ సూపరింటెండెంట్ బి రాంరెడ్డి వెల్లడించారు. అదేవిదంగా ఈరోజుతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని రాంరెడ్డి తెలిపారు. పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ వారి సహకారంతో పటిష్టమైన బందో బస్తు ఏర్పాటు చేసి ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించామని వెల్లడించారు. పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు ఆనందంతో కేరింతలు వేస్తూ సంతోషం వ్యక్తం చేశారు. విజయవంతంగా పరీక్షలు పూర్తి చేసుకున్న విద్యార్థులందరూ భవిష్యత్తు కోసం మంచి మార్కులు సాధించాలన్నారు.

# ఆర్‌సీసీ ఇళ్లలో అద్దెకు ఉంటున్నారా?

## అయితే మీకు ఇందిరమ్మ ఇల్లు లేనట్లే?

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ మచ్చ శ్రావణ్), మార్చి 13:

పేదల సొంతింటి కలను నిజం చేస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రాయపర్తి మండలంలో అభాసుపాలవుతోంది. క్షేత్రస్థాయిలో అధికారులు అనుసరిస్తున్న వింత పోకడలు, నిబంధనల పేరుతో పెడుతున్న కొర్రీలు లబ్ధిదారులను అప్పుల పాలు చేస్తున్నాయి. ముఖ్యంగా సొంత స్థలం ఉండి, నిలువ నీడ లేక ఆర్‌సీసీ (స్లాబ్) ఇళ్లలో అద్దెకు ఉంటున్న వారిని ధనికులుగా చిత్రీకరిస్తూ వారి బిల్లులను నిలిపివేయడంపై తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. పీడీ కార్యాలయంలో నిలిచిన బిల్లులు:మండలంలోని పలు గ్రామాల్లో లబ్ధిదారులు ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి పునాదులు, గోడల దశకు చేరుకున్నారు. అయితే, వీరి బిల్లులు ప్రస్తుతం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ (PD) కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. క్షేత్రస్థాయి పరిశీలనలో లబ్ధిదారులు అద్దె ఇళ్లలో ఉంటున్నారని, ఆ ఇళ్లు పక్కా ఇళ్లు (స్లాబ్) కావడంతో వారు ఈ పథకానికి అనర్హులని అధికారులు కొర్రీలు పెడుతున్నట్లు సమాచారం.

**పేదలపై నిబంధనల భారం**

సొంత ఇల్లు లేకనే కదా మేము అద్దెకు ఉంటున్నాం.. అద్దె ఇల్లు స్లాబ్‌ది అయితే మాకేం సంబంధం? అని బాధితులు అధికారులను నిలదీస్తున్నారు. కేవలం రేకుల షెడ్డు లేదా కచ్చా ఇళ్లలో నివసించే వారికే ప్రాధాన్యత ఇస్తామన్న నిబంధనతో, అద్దె ఇళ్లలో తలదాచుకుంటున్న వేలాది మంది పేదలకు అన్యాయం జరుగుతోంది. ఆందోళనలో లబ్ధిదారులు:ఇల్లు పూర్తవుతుందనే నమ్మకంతో బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులు, ఇప్పుడు పీడీ ఆఫీసు చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండటం లేదు. అధికారులు స్పందించి, వాస్తవ పరిస్థితులను గమనించాలని, కేవలం అద్దె ఇళ్ల సాకుతో బిల్లులు ఆపకుండా వెంటనే విడుదల చేయాలని రాయపర్తి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




- ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికులు సమ్మె నోటీసు
- సమస్యలను పరిష్కరించాలని డిమాండ్

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 13:

సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ మేరకు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న నేతృత్వంలో జేఏసీ నాయకులు, కార్మికులు బస్ భవన్‌లో అధికారులకు శుక్రవారం సమ్మె నోటీసు అందజేశారు. విధిలేని పరిస్థితుల్లో సమ్మె నోటీసు ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. 2021 వేతన సవరణ 30 శాతం ఫిట్‌మెంట్‌తో అమలుచేయాలని డిమాండ్ చేశారు.

# ఖాళీ సీట్ల కౌన్సెలింగ్‌కు అనుమతివ్వండి

- 377 పీజీ మెడికల్ సీట్లపై హైకోర్టులో కాలేజీల పిటిషన్
- సుప్రీంకోర్టు నిర్ణయం వెలువడే వరకువేచిచూస్తాం: హైకోర్టు

హైదరాబాద్: రాష్ట్రంలో మిగిలిపోయిన పీజీ మెడికల్ సీట్ల కౌన్సెలింగ్‌కు అనుమతి ఇచ్చేలా ఆదేశించాలంటూ తెలంగాణ ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల యాజమాన్యాల సంఘం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ విద్యా సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 377 పీజీ మెడికల్ సీట్లు మిగిలిపోయాయని, ఈ సీట్లకు స్టే వెకెంట్ లేదా అదనపు రౌండ్ కౌన్సెలింగ్‌కు అనుమతి ఇచ్చేలా కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలు, నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ), మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ, కాళోజీ హెల్త్ యూనివర్సిటీకి ఆదేశాలు జారీ చేయాలని యాజమాన్యాల సంఘం కోరింది. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం.. పీజీ కౌన్సెలింగ్‌లో పాల్గొనే పర్సంటైల్ స్కోరు తగ్గింపు అంశం సుప్రీంకోర్టులో ఉన్నందున అక్కడ నిర్ణయం వెలువడే వరకు వేచిచూస్తామని పేర్కొంది. ఈ అంశంపై కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ, ఎన్ఎంసీ వివరణ సమర్పించాలని పేర్కొంటూ విచారణను 26కు వాయిదా వేసింది.

# మేము లొంగిపోలేదు..

- సురక్షిత ప్రాంతానికి వెళ్తుండగా అరెస్టు చేశారు
- రిట్రీట్ కాలేకపోవడమే ఈ నష్టానికి కారణం
- ఇక ప్రజాక్షేత్రంలో ఉండి చట్టబద్ధంగా పోరాడతాం
- మావోయిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేయాలి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 13:

తాము ప్రభుత్వానికి లొంగిపోలేదని, సురక్షిత ప్రాంతానికి వెళ్తుండగా పోలీసులు అరెస్టు చేశారని మావోయిస్టు అగ్రనేతలు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి అన్నారు. డీజీపీ శివధర్‌రెడ్డి సమక్షంలో రహస్య జీవితం నుంచి బహిరంగ జీవితంలోకి వచ్చిన వీరు.. ఇకపై ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై చట్టబద్ధంగా పోరాడతామని తెలిపారు. అమరుల కుటుంబాలను ఆదుకోవాలనే చైతన్య కార్యక్రమంతో తమ రాజకీయ అరంగ్రేటం మొదలవుతుందన్నారు. మావోయిస్టు పార్టీని చట్టబద్ధమైన రాజకీయ పార్టీగా గుర్తించాలని, వివిధ కారణాలతో జైళ్లలో ఉన్న మావోయిస్టులను, వారికి మద్దతుగా నిలిచిన వారిని రాజకీయ ఖైదీలుగా గుర్తించి విడుదల చేయాలని కోరారు. ఆపరేషన్ కగార్ తర్వాత మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సూచనల మేరకు రిట్రీట్ కాలేకపోవడం ఇంత భారీ నష్టానికి కారణమైందని చెప్పారు. ఈ మేరకు వారు 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడారు. మాది లొంగుబాటు కాదు. కగార్ కొనసాగుతున్న క్రమంలో వేరే ప్రాంతానికి వెళ్లి.. పార్టీ శ్రేణులను సమీకృతం చేయడానికి వెళ్తుండగాతెలంగాణ పోలీసులు అరెస్టు చేశా రు. రాజిరెడ్డిని హన్మకొండలో, నన్ను హైదరాబాద్‌లో అదుపులోకి తీ సుకున్నారు. నిన్నటివరకు రహస్య జీవితంలో ఉన్నాం. ఇప్పుడు బహిరంగ జీవితంలోకి వచ్చి ప్రజల కోసం లీగల్ ఫ్రేమ్‌లో పనిచేస్తాం. 2024లో ఆపరేషన్ కగార్ మొదలైనప్పటి నుంచి వేలాది పోలీసుల మోహరింపు జరిగింది. ఇన్‌ఫార్మర్ల నెట్‌వర్క్‌ను బలోపేతం చేసుకుని, మా కదలికలపై నిఘాపెట్టారు. కాల్పులకు దిగగా కొందరు అమరులైతే మరికొందరు అరెస్టయ్యారు. ఆనాడు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యుల మధ్య సమన్వయం లేకుండాపోయింది. దీంతో ఈ పరిస్థితి వచ్చింది. అవును. అప్పట్లో శాంతిచర్చల కమిటీ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అడవుల్లో మేము తిరగలేని నిర్బంధ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆ క్రమంలోనే సురక్షిత ప్రాంతాలకు తరలాలని నిర్ణయం తీసుకున్నాం. సాయుధ పోరాట విరమణపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. నంబాలను సురక్షిత ప్రాంతానికి పంపిస్తున్నప్పుడు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆయనతోపాటు 28 మంది మావోయిస్టులు చనిపోయారు.




# పంచాయతీలకు రూ.640 కోట్లు

- 15వ ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేసిన కేంద్రం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-మార్చి 13:

ఆర్థిక సంఘం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధుల్లో మరో రూ.640 కోట్లు కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు విడుదల చేసింది. దీంతో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం బకాయిలను కేంద్రం విడుదల చేసినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరమైన యుటిలిటీ సర్టిఫికెట్లు, ఇతర నివేదికలను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తున్నందున నిధుల విడుదల ప్రక్రియ వేగవంతమైందని మంత్రి సీతక్క తెలిపారు.

**జల్‌జీవన్ మిషన్ మరో రెండేళ్లు: సీతక్క**

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం చేపట్టిన జల్‌జీవన్ మిషన్ గడువును మరో రెండే ళ్లు పొడిగించడం హర్షణీయమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్‌పాటిల్ అన్నిరాష్ట్రాల మంత్రులతో శుక్రవారం జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. వేలకోట్లు ఖర్చుచేసి ప్రభుత్వం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తోందని, దీని నిర్వహణ వ్యయంలో కేంద్రం కూడా భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన ఆవాసాలకు నీటి సౌకర్యం కల్పించేందుకు అవసరమైన నిధులను కూడా కేంద్రం అందించాలని మంత్రి సీతక్క కోరారు.

# పదో తరగతి పరీక్షలకు పటిష్ట భద్రత

**-పరీక్షా కేంద్రాల దగ్గర 144 సెక్షన్ అమలు**

**-జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



నేటి నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షలకు పోలీసు శాఖ పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 37 కేంద్రాల్లో 7212 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పరీక్షా కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థుల కోసం వారి తల్లిదండ్రులు, స్నేహితులు చీటీలు అందజేయడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ 200 మీటర్ల పరిధిలో ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమి గూడటం నిషిద్ధమన్నారు. నేటి నుంచి ఏప్రిల్ 16 వరకు ఈ ఆదేశాలు అమలులో ఉంటాయ ని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు పరీక్షల సమయంలో మూసివేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలక్ట్రానిక్ వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకు వెళ్లకుండా ఇన్విజిలేటర్లకు సహకరించాలని కోరారు.



# సీనన్న ఆత్మకు అశ్రు నివాళులు

**-సంతాపం వ్యక్తం చేసిన జర్నలిస్టులు**

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:

పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామ మాజీ సర్పంచ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్టా శ్రీనివాసరెడ్డి మరణం తీవ్ర విషాదాన్ని నింపిందని మండల జర్నలిస్టులు శ్రీనివాస యాదవ్, గోపాల్ చారి, ఈశ్వర్, వెంకట్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, బుద్వేష్, శివకుమార్ చారిలు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి పెద్ద దిక్కుగా ఉండే ఆయన పది రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్ లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అకాల మరణం పొందడం విచారకరమన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరిని తలలో నాలుకలా ఆప్యాయంగా పలకరించే శీనన్న ఇక లేరన్న వార్త విని తాము చలించిపోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలిగి వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరారు.



# 8వ వార్డు కౌన్సిలర్ కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 13

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయినాథ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింత గోపాల్ ముఖ్య అతిథులుగా రావడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైన మాసమని, రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపడుతూ, అల్లాకు ప్రార్థనలు నిర్వహిస్తూ, అల్లా ఆశీర్వాదములు పొందుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరీద్, మహిమద్దీన్, బద్దాద్, జమీర్, బందేలీ, నిజాం, అల్తాఫ్, మోహి, అజ్జు,యదు, ముస్తఫా, మొహమ్మద్,ఫయాజ్,అల్తాఫ్, అక్బర్ హుస్సేన్, కౌన్సిలర్ నసీరుద్దీన్,రత్నాకర్ రెడ్డి, కొల్కూర్ ప్రవీణ్, రామ్ రెడ్డి, అంజన్న, కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**-వేసవిలో తాగునీటికి లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.**

**-ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయాలి.**

**-సోలిపూర్ గ్రామాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

గ్రామాల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించి వేసవిలో తాగునీటికి లోటు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఖిల్లా గణపురం మండలం సోలిపూర్ గ్రామంలో సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టిన కార్యక్రమానికి



ఆయన ముఖ్య అతిథిగా హాజరై గ్రామంలో సందర్శించారు. తాగునీటి సరఫరాలో మండలానికే కేంద్ర బిందువుగా ఉన్న మిషన్ భగీరథ సంపు తో పాటు వాటర్ పైప్ లైన్ లను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి, గ్రామస్తులు ఖలీల్, బాల్ రెడ్డి, ఎర్ర శ్రీను, ప్యాటకృష్ణ, మాల మూర్తి, బొంగు శ్రీను, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచెయండి ఆదర్శశీగా నిలవండి అమీన్ పూర్ CI నరేష్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 13



గ్రామ అభివృద్ధి కమిటీలు గ్రామాల అభివృద్ధి కి కృషి చేసి ఆదర్శంగా నిలవాలని అమీన్ పూర్ జ× నరేష్ పేర్కొన్నారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు అమీన్ పూర్ ఎఱ గారిని ౦ఱ విజయరావు గారిని కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా జ× మాట్లాడుతూ అభివృద్ధి కమిటీలు అభివృద్ధి కి ప్రణాళికలు రచించి అన్నిరంగాలలో గ్రామాన్ని ముందుకు తీసుకువెళ్ళేవిదంగా అందరూ సమిష్టి కృషితో పార్టీలకు అతీతంగా ప్రయత్నం చేయాలనీ సూచించారు. రవీందర్ నాయకత్వంలో కమిటీ బాగా పనిచేయాలని సూచించారు. బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ మాట్లాడుతూ కమిటీకి ఎఱ గారు సూచించిన సలహాలు ఏంటో విలువైవనవని కచ్చితంగా మంచి ప్రణాళిక తో ముందుకువెళ్లి శాశ్వత అభివృద్ధి ని సాధించే దిశగా కమిటీ ముందుకు వెళ్తుందని తెలిపరు. అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని పేర్కొన్నారు.. ఈకార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అదెల్లి రవీందర్ ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ నక్కల కిష్టయ్య కార్యదర్శి బంటు రమేష్ దండు జ్ఞానేశ్వర్ కోశాధికారి బంటుశివ కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్ ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# కంబాలపల్లి గ్రామంలో సర్పంచ్ ఇందూరి భారతమ్మ బాబు ఇల్లు భూమి పూజ



నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 13

కంబాలపల్లి గ్రామ సర్పంచ్ ఇంధూరి భరతమ్మ బాబు ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేయటం జరిగింది ముఖ్య అధితులు జణజ చెర్మెన్ గడీల రాంరెడ్డి, రెజింతల్ గ్రామ సర్పంచ్ ఆశిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అద్యక్షుడు భీంసేనారెడ్డి, .ఉపసర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ, ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, .సభ్యుడు ప్రభు,సభ్యుడు ప్రభాకర్ రెడ్డి,సభ్యుడు మునీర్, కృష్ణ,నర్సిములు,సురేష్.మేస్త్రీ, దుర్గా మేస్త్రీ,శివ తధితరులు పల్గొనడం జరిగింది.



# తోటి స్నేహితుల ఆడబిడ్డల వివాహాలకు 'బంగారు తల్లి' పేరుతో సహాయం

## పరస్పర సహకారంతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న పూర్వ విద్యార్థులు

నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి

కాలం మారినా నిజమైన స్నేహం మాత్రం మారదనే మాటకు మండలం లోని ముల్కనూర్ జెడ్పీహెచ్ఎస్ 1997--98 పదో తరగతి బ్యాచ్ స్నేహితులు ఉదాహరణగా నిలుస్తున్నారు. చిన్నప్పటి నుంచి కలిసి చదువుకున్న వారు ఇప్పుడు జీవితంలో ఎవరి పనుల్లో వారు బిజీగా ఉన్నా స్నేహబంధాన్ని కొనసాగిస్తూ పరస్పరం అండగా నిలుస్తున్నారు.కేవలం జ్ఞాపకాలకే స్నేహాన్ని పరిమితం చేయకుండా ఒకరి కుటుంబానికి మరొకరు భరోసాగా నిలవాలనే సంకల్పంతో ఈ మిత్రబృందం "బంగారు తల్లి" అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. తమతో కలిసి చదువుకున్న స్నేహితుల ఇంట్లో ఆడబిడ్డల వివాహాలు జరిగే సమయంలో అందరూ కలిసి సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఇందులో భాగంగా తమ తోటి స్నేహితుడు వంగరాజు కుమార్తె సిరి వివాహం సందర్భంగా మిత్రబృందం సభ్యులు కలిసి రూ.70 వేల నగదు సహాయంతో పాటు పట్టు వస్త్రాలను అందజేసి తమ స్నేహబంధాన్ని చాటుకున్నారు.

దాదాపు 25 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ స్నేహం కష్టకాలంలో ఒకరికొకరు తోడుగా నిలవడం, సంతోష సమయంలో భాగస్వాములు కావడం వంటి మంచి సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది. ఆపదలోనైనా "మేమున్నాం" అంటూ ముందుకు వచ్చే ఈ మిత్రబృందం, భవిష్యత్తులో కూడా తోటి స్నేహితుల కుటుంబాలకు అవసరమైనప్పుడు సహాయ సహకారాలు అందిస్తూ 'బంగారు తల్లి' కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.స్నేహానికి కొత్త అర్థం చెబుతూ సమాజానికి మంచి సందేశం ఇస్తున్న ముల్కనూర్ జెడ్పీహెచ్ఎస్ 1997--98 బ్యాచ్ విద్యార్థులను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, స్టేషనరీ పంపిణీ

దాట్ల, దంతాలపల్లిమండలం(నేటి ఫోకస్ న్యూస్): మార్చి 13

దంతాలపల్లి మండలంలోని దాట్ల ఉన్నత పాఠశాలలో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 విలువగల పరీక్షల సామాగ్రి, స్టేషనరీ వస్తువులు దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కొమ్మవరపు కృష్ణయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ వారి ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రి, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. పదో తరగతి పరీక్షల కి సంబంధించి విద్యార్థులు ఎలా ప్రిపేర్





కావాలో, పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. . టీచర్స్ క్లబ్ బాధ్యులు చింతల సురేష్ మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ సేవే మార్గం.. సేవే లక్ష్యం..తో పనిచేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామయ్య మాట్లాడుతూ మా పాఠశాలకు పరీక్ష సామాగ్రి అందించడం అభినందనీయమని మరియు పదో ఉత్తమ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, స్వప్న, రమేష్, సునీత, ప్రేమ్, కొంపెల్లి రామయ్య, సాయి, రోషిని, యాకస్వామి , మాధవి, రిషిత విద్యార్థులు పాల్గొన్నారు.



# గంట్ల కుంట గ్రామంలో వేసవి దాహార్తిని తీర్చిన సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న



పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మర్చి 13

ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్ల కుంట గ్రామంలోని ఎస్సీ కాలనీ మరియు కొత్తవడా, మెన్ రోడ్ పరిసర ప్రాంత ప్రజలు, నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు గ్రామ సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వేసవిలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో గ్రామస్థులు నీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించిన సర్పంచ్, తక్షణమే స్పందించి గ్రామంలో శుక్రవారం కొత్తగా బోరు వేయించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ యాకలక్ష్మి సోమన్న మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడటమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. గ్రామస్థుల అవసరాలను గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన ఈ బోరు వేయించి నీటి సరఫరాకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామంలో ఏ ఒక్కరు కూడా నీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఆమె వివరించారు.

గ్రామంలో వేసవి కాలంలోనే నీటి సమస్యను గుర్తించి, స్వయంగా దగ్గరుండి బోరు వేయించిన సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి సోమన్న గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న సర్పంచ్ పనితీరుపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మునిపల్లి గ్రామ సర్పంచ్ వేసవి దాహార్తిని తీర్చిన శ్రీమతి రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 13

సంగారెడ్డి జిల్లా అందోల్ మండలము మండలము మునిపల్లి గ్రామంలో 7వ వార్డులో గ్రామ సర్పంచ్ శ్రీమతి రాజగోని సౌందర్య నరేందర్ గౌడ్ (వీ.జూవీ ూది) బోర్ వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రాజు పటేల్ ఉప సర్పంచ్ ఇందూరి పాండు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు యువజన నాయకులు పాల్గొనడం జరిగింది.